


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 23-08-2023 సంపుటి : 04 సంచిక : 312 పేజీలు : 8 వెల : రూ 3-00

## 28న దిల్లీకి తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఈనెల 28న దిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో అక్రమ ఓట్ల తొలగింపు వ్యవహారంపై.. దిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేయనున్నారు.ఓట్ల తొలగింపులో 'ఊరూరా ఉరవకొండ' లాంటి ఘటనలు ఉన్నాయని సీఈసీ దృష్టికి తీసుకెళ్లనున్నారు. వైకాపా సానుభూతిపరుల దొంగ ఓట్లు చేర్చడం.. తెదేపా అనుకూల ఓట్లు తొలగించడంపై ఫిర్యాదు చేయనున్నారు.వాలంటీర్ల ద్వారా తెదేపా – వైకాపా అనుకూల ఓట్ల సమాచారం సేకరించి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఎన్నికల సంఘం దృష్టికి ఆయన తీసుకెళ్లనున్నారు. ఓట్ల అక్రమాలపై ఉరవకొండ, పర్చూరు, విజయవాడ సెంట్రల్, విశాఖ తదితర ఘటనల సాక్ష్యాలను సీఈసీకి చంద్రబాబు అందించనున్నారు. తెలుగుదేశం నేతల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవట్లేదనే విషయాన్ని కూడా సీఈసీకి నివేదించనున్నారు.ఏపీలో ఓట్ల జాబితాలో అక్రమాలపై సమాచార సేకరణకు ఇప్పటికే తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. వచ్చిన సమాచారం మొత్తాన్ని క్రోడీకరించి సీఈసీకి తెలుగుదేశం పార్టీ సమర్పించనుంది. అక్రమాలు నివారించటంతో పాటు బాధ్యులైన ప్రతి అధికారిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని సీఈసీని చంద్రబాబు కోరనున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతంగా తీసుకెళ్లండి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ :-ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రుల్లా, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు కేవలం 18 శాతం మాత్రమే వస్తున్న నేపథ్యంలో... ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు దీటుగా వైద్యాధికారులు పనిచేసి కనీసం 50 శాతం ఆరోగ్య శ్రీ నిధులు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వ్యాధులన్నీ ఎన్రోల్ చేయాలన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ ఆర్థిక ప్రయోజనం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిహెచ్ పరిధిలో ప్రతిరోజు ప్రసవాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేట్ ఆస్పత్రులకు ఎంతమంది వెళ్తున్నారనే అంశాలపై ఆరా తీసి రోజువారి నివేదికలు పంపించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఏ కారణం చేత ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చిందనే అంశాలపై అన్వేషించి నివేదికలు ఇవ్వాలన్నారు. ఇందుకోసం ఏఎన్ఎం, ఆశ వర్కర్లను వివరాలు సేకరించేందుకు వినియోగించాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలకు ఇబ్బందులు ఎదురైతే సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా హాస్పిటల్ లకు తరలించాలన్నారు. నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతో పాటు ఆరోగ్య సిబ్బంది కొరత లేకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు.

## పిల్లలకు భోజనం పెట్టడంలో ఎలాంటి ఇబ్బంది లేదు

- జిల్లాలో అన్ని స్కూల్స్, హాస్టళ్లను పరిశీలించాం
- అన్ని చోట్ల బియ్యం స్టాక్ ఉంది
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కోసిగి, ఆగస్ట్ 22(విభారె న్యూస్) పిల్లలకు భోజనం పెట్టడంలో ఎలాంటి ఇబ్బంది లేదని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కోసిగి ఏపీ మోడల్ స్కూల్ మరియు బాలికల హాస్టల్ ను తనిఖీ చేశారు.. విద్యార్థినులతో మాట్లాడారు టిఫిన్,భోజనం,స్నాక్స్ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.బియ్యం స్టాక్ ను పరిశీలించారు అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ పత్రికల్లో బియ్యం లేవని వ్యతిరేక వార్తలు వచ్చిన కారణంగా కోసిగి ఏపీ మోడల్ స్కూలే కాకుండా జిల్లాలో ఉన్న అన్ని స్కూల్స్ లో మధ్యాహ్న భోజనం, వెల్ఫేర్ హాస్టల్స్ లో బియ్యం స్టాక్ ను చెక్ చేశామని తెలిపారు.. అన్ని చోట్ల స్టాక్ ఉందని కలెక్టర్ తెలిపారు..అదే క్రమంలో కోసిగిలో ఉండే మోడల్ స్కూల్, బాలికల హాస్టల్ లో కూడా ఫిజికల్ గా బియ్యం స్టాక్ ను తాను చెక్ చేశానన్నారు..ఇక్కడ కూడా వారానికి సరిపడా బియ్యం స్టాక్ ఉందని కలెక్టర్ తెలిపారు.. ఎవరూ లేకుండా పిల్లలతో కూడా విడిగా మాట్లాడానన్నారు.. టిఫిన్, స్నాక్స్, లంచ్, డిన్నర్ అంశంలో ఏమైనా ఇబ్బంది పడ్డారా అని అడిగానని, ఇక్కడ ఉన్న 78 మంది పిల్లల్లో ఎవరూ కూడా భోజనం విషయంలో ఇబ్బంది పడలేదని తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిజికల్ గా బియ్యం స్టాక్ ఉందని, భోజనం విషయం లో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు..బియ్యం స్టాక్ లో ఎప్పుడైనా ఇబ్బందులు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, పిల్లలకు భోజన పరంగాఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు

## హుండీ ఆదాయం రూ.2,కోట్ల 35 లక్షలు



మంత్రాలయం, ఆగస్టు,22,( విభారే )ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. స్వామివారి హుండీ ఆదాయం రూ. 2, 35, 62, 719 వచ్చింది. ఆగస్ట్, 2023 నెలకు 22 రోజుల హుండీ లెక్కింపులో కేవలం కరెన్సీ లెక్కింపు పూర్తయింది. రూ.2, 35, 62, 719 లను డిపాజిట్ చేశారు. నాణేల లెక్కింపు జరుగుతోంది అని మఠం మేనేజర్ తెలిపారు.

## రాయలసీమకు సాగు, త్రాగునీరు అందించిన ఘనత వైస్సార్ దే

### ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి





అనంతపురం ప్రతినిధి ఆగస్టు 22 విభారే న్యూస్ ఉరవకొండ నియోజకవర్గంవజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద హంద్రీనీవా 8 వ లిఫ్ట్ కు చేరిన కృష్ణా జలాలు, లిఫ్ట్ మోటార్లు ఆన్ చేసి జీడిపల్లి రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, అధికారులు,కృష్ణమ్మకు సాగునీరు, తాగునీరు లేక నానా కష్టాలు పడుతున్న రాయలసీమ ప్రజల బాధలు తీర్చిన ఏకైక ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు.కృష్ణా జలాలు జిల్లాలోకి ప్రవేశించాయి. వారం రోజుల క్రితం కర్నూలు జిల్లా మాల్యాల ఎత్తిపోతల పథకం నుంచి అనంతపురం జిల్లాలోని హంద్రీనీవా కాలువకు నీటిని వదిలారు. మంగళవారం తెల్లవారుజామున ఉరవకొండ నియోజకవర్గంలోని రాగులపాడు వద్ద 8 వ లిఫ్ట్ కు చేరాయి.దింతో ఉ రవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, హంద్రీనీవా అధికారులు,వైస్సార్సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూడు మోటార్ల ద్వారా మొత్తం తొమ్మిది వందల క్యూసెక్కుల నీటిని జీడిపల్లి రిజర్వాయర్ కు విడుదల చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీర సమర్పించి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వరమని చెప్పారు. ఈ కాలువ సామర్థ్యాన్ని ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెడల్పు చేయడం ద్వారా 6 వేల క్యూసెక్కుల నీటిని తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారని తెలిపారు. గాలేరు–నగరి హంద్రీనీవాతో అనుసంధానం చేయడం ద్వారా అనంతపురం జిల్లాకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా చర్యలు చేపట్టారన్నారు.ఈ సంవత్సరం ఆగస్టు నెలలో అతి తక్కువ వర్షపాతం నమోదై రైతులు తీవ్ర ఇబ్బందులు ఉన్న తరుణంలో,తీవ్ర వర్షాభావ పరిస్థితులలో జిల్లాలోకి కృష్ణమ్మ పరవళ్ళ ఎప్పుడెప్పుడా అంటూ ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో హంద్రీనీవా జలాలు జిల్లాలోకి ప్రవేశించడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.హంద్రీనీవా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం మాల్యాల వద్ద 2200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని నీటి లభ్యతను బట్టి మిగతా మోటార్లను ఆన్ చేసి నీటిని జీడిపల్లి జలాశయానికి తరలించి బెలుగుప్ప, ఉరవకొండ, గుంతకల్లు మండలాలలోని చెరువులకు నీరు అందించి అనంతరం ఇతర జిల్లాలకు తరలించనున్నట్టు అధికారులు తెలిపారు. కృష్ణా జలాలు హంద్రీనీవా ప్రధాన కాలువలోకి వస్తుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరుగుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, హంద్రీనీవా అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కర్నూలు నగరంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం, ప్రయోగశాల భవనం మంత్రి, అధికారులచే ప్రారంభం.



కర్నూలు ఆగష్టు 22 విభారె న్యూస్.నగరంలోని వెంకటరమణ కాలనీ నందు 1213 చదరపు గజాల స్థలంలో రూ.16.93 కోట్ల రూపాయల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం, ప్రయోగశాల నూతన భవనంను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్,నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రెటరీ శ్రీధర్,జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ప్రారంభించారు..కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,నగర మేయర్ బి.వై. రామయ్య,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మంచి అభివృద్ధి కార్యక్రమం చేపట్టారు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.పొల్యూషన్తో భారత దేశంలో పెద్ద పెద్ద నగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉంది దీని కారణంగా మనిషికి జీవన ప్రమాణ రేటు తగ్గిపోతుంది..దీనిని స్వయంగా చిఊూ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) కూడా నిర్ధారించింది.శివారులోని ఫ్యాక్టరీల నుండి కాలుష్యం వెలువడుతుంది కాబట్టి దీనిపై అధికారులు దృష్టి సాధించాలి అలాగే సమస్యలను నియంత్రించాలని ప్రజలు కూడా కాలుష్య నియంత్రణ కోసం పరిసరాలు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఎంపీ తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 23-08-2023

## నిరంకుశం ప్రజాస్వామ్యాన్ని దహిస్తుంది!

ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా..ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని మలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు కూడా ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. నిజానికి ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావ రణం లేకుండా పోతోంది. నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తు న్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలా మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ,మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని కెసిఆర్ తరచూ మండిపడుతుంటారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచిది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. మోడీయే కాదు, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, జగన్‌లు కూడా అహంకారంలో తక్కువేమీ తినలేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మొస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. ఇటీవల మరణించిన ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు కూడా కెసిఆర్ ఇంటర్వ్యూ ఇవ్వలేదన్న ప్రచారం ఉంది. ఇది నిజంగా బాధపడే విషయం. తెలంగాణ కోసం గజ్జెకట్టి ఊరూరా పాటలు పాడి జనాలను చైతన్యం చేసిన గద్దర్‌కే ఇంతటి అవమానం ఎదురవుతే ఎలా? కోదడంరావ్ కావచ్చు..మరెవరైనా కావచ్చు ప్రజా సమస్యలపై నేరుగా కలిసే అవకాశం లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. ఉమ్మడి ఏపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లు తీసేస్తూ మాట్లాడుతున్నారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖజానా ను ఊడ్చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలు కాలు బయటపెడితే అరెస్టులతో బెదిరిస్తున్నారు. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. అందుకే ప్రజల ఆవేదనలు మీడియా కథనాలుగా ప్రచిరించినా, ప్రసారం చేసిన తట్టుకోలేక పోతున్నారు. వ్యతిరేకంగా కథనాలు రావడానికి ఇష్టపడడం లేదు. అందుకు ప్రధాన కారణం వారి వ్యవహారశైలి తప్ప మరోటి కాదు. పారదర్శకత లేకుండా, ఇష్టారాజ్యంగా, పాలన సాగిస్తున్న నేతలు అహంకారాన్ని వీడాకుంటే ప్రజలు ఎప్పుడో ఒకప్పుడు గుర్తించి, తమకు అవకాశం వచ్చినప్పుడు చూసుకుంటారు. ఒంటి స్తంభపు మేడలో నివసిస్తూ ఎవరిని దగ్గరకు రాకుండా చేస్తున్నారు. వ్యతిరేకంగా వార్తలు రాసినంత మాత్రాన వారిని బద్ధ శత్రువులుగా పరిగణించడం ఏ తరహా ప్రజాస్వామ్యమో వీరు చెప్పాలి. అహంకార పూరితంగా ప్రవర్తిస్తున్న నేతలకు ప్రపంచంలో ఆయా దేశాల్లో ప్రజలు బుద్ది చెబుతూనే ఉన్నారు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే పార్టీ ఐదు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమి ఫైనల్ లాంటివి కావడంతో బీజేపీ దక్షతకు అత్యంత కీలకం కానున్నాయి. 2024లో జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుస్తామని ఎర్రకోట మీదుగా సవాల్ విసిరారు. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు.

# సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

## పి రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,






కర్నూలు, ఆగష్టు 22 విభారె న్యూస్ : రాష్ట్రాన్ని కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన విశాఖ జిల్లాలో ప్రారంభమైన సిపిఐ బస్సు యాత్ర సెప్టెంబర్ 1 వ తేదీన వస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య గారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, మంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు సిపిఐ కర్నూల్ నగర జనరల్ బాడీ సమావేశం సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా రామచంద్రయ్య గారు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేవలం ఆదాని అంబానీలకు ఊడిగం చేసే విధంగా తయారయిందని విమర్శించారు బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగ సమస్యలు పెంచి పోషించే విధంగా విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్నిచ్చే ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్,రైల్వే, విమానాశ్రయాలు, పోర్టులు, అన్ని ఆదాని గ్రూపుకు కట్టబెడుతూ ప్రశ్నించే ప్రజల పైన మీడియా సంస్థల పైన ఊపు అలాంటి చట్టాలను ఉపయోగించి అక్రమంగా నిర్బంధిస్తూ సర్వనాశనం చేయడమే కాకుండా దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయన్నారు నిరుద్యోగ సమస్య నుండి యువతను తప్పుదారి పట్టించేందుకు మతాల మధ్య చిచ్చు పెడుతూ మత ఘర్షణలు ప్రేరేపిస్తుందన్నారు మణిపూర్ లో గత మూడు నెలల నుండి అనేక అరాచకాలు జరుగుతున్న మహిళలను కిరాచకంగా హతమారుస్తున్న చర్యలు తీసుకోవాల్సిన ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు కావున ఇలాంటి దుర్మార్గాల నుండి దేశాన్ని రక్షించుకుందామని, అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఖానా అంటే తందాన అంటూ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా విభజన హామీలు రాబట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందడమే కాకుండా నిరసన తెలియజేసే హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యం పైన దాడి చేస్తూ రాష్ట్ర ప్రజల హక్కులను కాలరస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుందని కావున నియంత వైసిపి పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకున్నారని సిపిఐ బస్సు యాత్ర ఆగస్టు 17వ తేదీన విశాఖ జిల్లాల ప్రారంభమై రాష్ట్రమంతా తిరిగి సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతి భారీ బహిరంగ సభ ముగుస్తుందని కావున ఈ బస్సు జాతలో అధిక సంఖ్యలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సాగునీటి ప్రాజెక్టులను సాధించుకుందాం సిపిఐ జిల్లా కార్యదర్శిబి గిడ్డయ్య రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం మాది రైతుల ప్రభుత్వం అంటూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టుల స్ఫూర్తిని కొనసాగిస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఆచరణలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచి జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న దేశాన్ని రక్షించుకుందాం రాష్ట్రాన్ని కాపాడుకుందాం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్ర సెప్టెంబర్ ఒకటవ తేదీ సాయంత్రం కర్నూల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించి సెప్టెంబర్ 2 తేదీన మధ్యాహ్నం ఆలూరులో వెదవతి గోష పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని సాయంత్రం నాలుగు గంటలకి పత్తికొండలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని కావున కర్నూలునగరం, ఆలూరు,పత్తికొండలో జరిగే బహిరంగ సభల్లో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఎస్ఎన్ రసూల్, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శిలు చంద్రశేఖర్,మహేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ,శ్రీనివాసులు, కారుమంచి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాల గిడ్డమ్మ నగర కార్యదర్శి శ్రావణి, సిపిఐ కర్నూల్ నగర కార్యవర్గ సభ్యులు బిషన్న, మల్లన్న, భద్ర కుమారు అన్వర్,ఖాజా హుస్సేన్,శాఖా కార్యదర్శులు బాబయ్య,రామచంద్ర,ఖాజా ముని,కర్రి ముని,, రాజేష్, శేషమ్మ, కుమార్ రాజా, సుధాదేవి,పావని, చంద్రఖాలా, నాగేశ్వరమ్మ, బుడ్డల బువ్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల చిరు నవ్వే రోగికి సగం బలం



కర్నూలు, ఆగష్టు 22 విభారె న్యూస్ : ఆయన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి.. వయసు 64 సంవత్సరాలు.. జనవిజ్ఞాన వేదికలో సభ్యులు.. ప్రజా పరిరక్షణ ఉద్యమాల సమితిలో సభ్యుడు.. ప్రజా పరిరక్షణ ఐక్యవేదిక అనంతపురం జిల్లా అధ్యక్షుడు.. మూఢనమ్మకాల మీద, కులమతాల మీద పోరాడే అలుపెరుగని యోధుడు.. కమ్యూనిస్టు పోరాటాల పురిటి గడ్డ అనంతపురం వాస్తవ్యుడు.. ఆయనకు కష్టం వచ్చింది.. గత 20 సంవత్సరాలుగా గుండెలో జబ్బు ఉంది.. గుండెలోని కవాటం చెడిపోయింది.. ఆయన కూతురు పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ గా పని చేస్తుంది.. కానీ భయంతో మందులతోనే కాలం వెళ్లబుచ్చుతో ఉన్నాడు.. మరి ఇప్పుడు జబ్బు క్లైమాక్స్కు చేరింది.. హార్ట్ ఫెయిల్యూర్ అయిపోయింది.. ఒకటే ఆయాసం కూర్చొనివ్వదు పడుకొనివ్వదు.. ఆపత్కాల పరిస్థితుల్లో అనంతపురంలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చేరాడు.. రికవరీ అయ్యాడు ఆంజియోగ్రమ్ చేశారు.. కరోనరీ రక్తనాళాల్లో కూడా కొంచెం జబ్బు ఉంది కావున వాల్వు రీప్లేస్మెంట్ కాంప్లికేటెడ్ అని తెలిపారు.. సాధారణంగా రుమాటిక్ హార్ట్ జబ్బులు యుక్త వయసులో వాళ్లకు వస్తాయి.. వయసు మళ్ళిన వారిలో కరోనారీ జబ్బులు కూడా కలిసినప్పుడు ఆపరేషన్ చేయడం కష్టమవుతుంది.. చాలా హై రిస్క్ తో కూడుకొని ఉంటుంది.. మరి అంత ప్రజా సేవ చేసి పాపులర్ గా కమ్యూనిస్టు ఉద్యమాలలో ఉన్న ఓ వ్యక్తికి ఆపరేషన్ చేయాలంటే కొంత ఆలోచించాల్సిన విషయమే... సమాజంలో ప్రశ్నించే వారిని, లాయర్లను, కమ్యూనిస్టులను అందులో పేదవారైతే ఆపరేషన్ చేయాలంటే డాక్టర్లు జడ్సుకునే కాలమిది.. కర్నూలు లో ఉండే డాక్టర్ వి బ్రహ్మారెడ్డి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు.. అంతేకాకుండా అనంతపురం చెందిన తరిమెల అమర్నాథ్ రెడ్డి గారి రికమండేషన్ ఇక చెయ్యక తప్పదు...అదే సమయానికి మా ఆస్పత్రిలో ఓ మిషన్ చెడిపోయింది.. అరే ఓ రెండు వారాలు ఆగండి మిషన్ రిపేర్ అయినాక చేస్తాము అని చెప్పాము.. కానీ ఆయన రెండు వారాలు కాకుంటే రెండు నెలలైనా మీరే చేయాలి తప్పదు అని వెయిట్ చేశాడు.. తప్పించుకునే వీలు లేదు.. ఆరోగ్యశ్రీలో చేయడానికి కూడా అర్హుడే... ఆయనకు ఓ వారం కింద మైట్రల్ వాల్వు రీప్లేస్మెంట్ మరియు కార్డల్ ప్రిజర్వేషన్ అనే ఆపరేషన్ వైయస్సార్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేయడం జరిగింది... ఆపరేషన్ చక్కగా జరిగింది పేషంట్ చకచకా కోల్కున్నాడు.. మా నర్సింగ్ సిబ్బంది సేవలు చాలా బాగున్నాయి అని మెచ్చుకున్నారు... మీరు ఎన్నో ఆసుపత్రులు తిరిగారు కదా మా దగ్గరే ఎందుకు చేపించుకోవాలని పట్టుబట్టారు.. అని అడిగితే.. మీరు చిరునవ్వుతో పలకరించే విధానం, సమస్యను సవివరంగా, పేషెంట్ ను ఓ మిత్రునిగా భావించి చెప్పే విధానం, నాకు నచ్చింది అందుకే మీ దగ్గర చేపించుకున్నాను అని అన్నారు... సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సరిగా చూడరు.. పేషెంట్లను కసురుకుంటారు అని అనుకుంటారు.. కానీ మనం మాట్లాడే విధానం తోనే సగం మంది ఇంప్రెస్ అవుతారు.. పేషెంట్ కు వైద్యుని పట్ల మొట్టమొదట ఏర్పడవలసింది ఓ బాండింగ్.. ఆ బాండింగ్ ఏర్పడితే ఇక వైద్యులు ఏం చెప్పినా పేషెంట్ శిరసా వహిస్తాడు.. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్న ఆపరేషన్ చేపించుకోవాలన్నా భయపడతారు అటువంటిది ఏకంగా గుండె ఆపరేషన్ చేపించుకున్నాము అని అంటే అది మీ చిరునవ్వే అని అన్నాడు..ఇక చెప్పేదేముంది.. నేను కూడా మరలా చిరునవ్వు నవ్వాను..డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి ఏం ఎస్ ఏం సి హెచ్‌గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు, డిప్యూటీ సూపరింటెండెంట్,ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలువైస్సార్సీపీ హెల్త్ యూనివర్సిటీ అకాడమిక్ సెనేట్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మరియు పారామెడికల్ బోర్డు మెంబర్..ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ మెంబర్..

# రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యం




అనంతపురం ప్రతినిధి ఆగస్టు 22 న్యూస్ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యమని డిసిసి అధ్యక్షులు సుధాకర్ హిందూపూర్ కాంగ్రెస్ కన్వీనర్ నాగరాజు ఈ సందర్భంగా హిందూపూర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోఆర్డినేటర్స్ సమావేశం నిర్వహించారు పార్టీ కార్యాలయంలో కో,ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ ,డీసీసీ రఘువీరారెడ్డి నీ అచిఅ సభ్యులుగా నియమించిన ఏఐసీసీ అధ్యక్షులకు, రాహుల్ గాంధీ గారి కి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీకి అహర్నిశలు కష్టపడి పనిచేసి,అసెంబ్లీ లో అన్ని మండలాలు పంచాయతీల్లో తిరిగి మన పార్టీ నాయకులను కలసి పార్టీని బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేయాలన్నారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆదిమూర్తి బాలాజీ మనోహర్ నాగరాజు అమానులా శ్యామ్ కిరణ్ జమీల్ రామాంజినేయులు హన్మంతరా? యుడు రాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆర్లబండ సహకార సంఘం అభివృద్ధికి కృషి..

### ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు

కోసిగి, ఆగష్టు 22 (విభారె న్యూస్) ఆర్లబండ సహకార సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి సహాయ సహకారాలతో ముందుకు తీసుకువెళ్తానని ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు అన్నారు. మంగళవారం ఆదోని డివిజన్ స్థాయి సహకార సంఘాల కంప్యూటరీకరణ అంశంపై సంఘాల అధ్యక్షుల సమావేశంను కెడిసిసి బ్యాంకు సిఈఓ రామాంజనేయులు అధ్యక్షతన పత్తికొండ శ్రీ సాయిబాబా దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంనకు ముఖ్య అతిథిగా కెడిసిసి బ్యాంకు చైర్మన్ శ్రీమతి యస్వీ విజయ మనోహరి గారు పాల్గొన్నారు.ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి,యువనేత ధరణీ రెడ్డి మరియు మండల ఇంచార్జీ మురళీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విజయ మనోహరి గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆర్లబండ సహకార సంఘం పటిష్టతకు మరిన్ని సహాయ సహకారాలు అందించాలని ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు కోరారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు



**మంత్రాలయంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ను రైతులు మంగళవారం ముట్టడించి రాస్తారోకో చేపట్టారు.**

మంత్రాల యం, ఆగస్టు,22,( విభారీ ):ఎగువ నుంచి తుంగభద్ర ప్రాజెక్టుకు నీళ్లు వచ్చినప్పటి నుంచి 3 ఫేజ్ కరెంట్ కట్ చేశారని వాపోయారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఏఈ, ఏడీఏలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# తేలుకాటుతో అస్వస్థకు గురైన విద్యార్థిని





కోసిగి, ఆగస్టు 22 (విభారె న్యూస్) కోసిగి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు తేలుకాటుతో ఎనిమిదవ తరగతి విద్యార్థిని విజయలక్ష్మి అస్వస్థకు గురైంది వెంటనే గమినించిన ఉపాధ్యాయులు విద్యార్థిని ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువెళ్లి వైద్యం చేయించారు. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు పాఠశాల దగ్గరికి వెళ్లి సందర్శించారు ఆనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు తో సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ మండల సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్. ఈరేష్ మాట్లాడారు అనంతరం వారూ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో క్లాస్ రూమ్ లో తేళ్లు చేరుతున్నాయి అన్నారు క్లాస్ రూమ్ లో చెత్త చెదారం పెరుకోపోవడం తో అపరిశుభ్రంగా గదులు ఉండడంతో విద్యార్థి తేలుకాటు గురైందని వారు అవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని స్లీపర్స్ నియమించారు కానీ పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు స్లీపర్స్ పరిసరాల శుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యంగా వహిస్తూ ఉన్నారు పాఠశాల గదులను విద్యార్థులే శుభ్రం చేసుకుంటే స్లీపర్స్ ఎందుకు ఉన్నారని వారు మండిపడ్డారు, అలాగే బాత్రూమ్ క్లీనింగ్ చేయకుండా దుర్వాసన వస్తున్న బాత్రూమ్స్ శుభ్రపరచకుండా నిర్లక్ష్యంగా స్లీపర్స్ వ్యవహరిస్తున్నారు అని వారు అన్నారు వారి నిర్లక్ష్యంతోనే ఈరోజు విద్యార్థి తేలు కాటుకు గురైంది అని తెలిపారు ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్లీపర్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఉపద్యాయురాలును డిమాండ్ చేశారు ప్రధాన ఉపాధ్యాయురాలు వివరణ ఇలాంటి సంఘటనలు పునరుత్వం కాకుండా స్లీపర్స్ పిలిపించి ప్రతి పాఠశాల గది ఉదయము, సాయంత్రం పరిశుభ్రపరిచేల వారిపై చర్యలు తీసుకుంటామని వారు అన్నారు అలాగే ఏ ఒక్క విద్యార్థి కూడా ఈలాంటి సంఘటనలు జరగకుండా చూస్తాను అని హామీ ఇచ్చారు మళ్లీ ఇలాంటి సంఘటన జరిగితే స్లీపర్స్ ను వారి ద్వారా లెటర్ రాయించుకుని తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి వీరేష్, లక్ష్మన్న,నరసింహులు, ఖాదర్, సోమ శేఖర్,అశోక్,బాలాజీ, హనుమంతు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమ బాధ్యత కమిషనర్ తీసుకోవాలి.- సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు.



ఎమ్మిగనూరు ఆగష్టు 22 విభారె న్యూస్.మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమ బాధ్యత కమిషనర్ తీసుకోవాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, ఐ ఎఫ్ టి యు తాలూకా కార్యదర్శి కె ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏళ్ల తరబడి పని చేస్తున్న వీరి వేతనాల్లో పూతపెట్టిన పిఎఫ్ ఈఎస్ఐ సొమ్ముకు పద్ధతి లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులకు పిఎఫ్ నెంబర్ కేటాయించడం లేదని, జాయినింగ్ రిపోర్టు కూడా ఇవ్వడం లేదని,ఈఎస్ఐ హాస్పిటల్ లో కేవలం టాబ్లెట్లు మాత్రమే ఇస్తున్నారు అన్నారు. ఏదైనా అనారోగ్యంతో మృతి చెందితే కార్మికుల అంత్యక్రియలకు కూడా డబ్బు ఇవ్వడం లేదన్నారు. మరణించిన కార్మికుని కుటుంబానికి ఒకరికి ఉద్యోగము ఇవ్వడం లేదని, ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారని మృతుల కుటుంబాలకు జగనన్న రాజ్యంలో రోడ్డుపాలయ్యారన్నారు కార్మికులకు సాధారణ సెలవులు మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. వీరి భద్రతను కమిషనర్ ఏ చూసుకోవాలన్నారు. కార్మిక సంఘ నాయకులు ఎస్ రాజు యు వీరేష్ జై నాగరాజు బి ఎల్లప్ప కే ప్రతాప్ కే ఇస్మాయిల్ బి కేశన్న ఏసు మునీంద్ర రవి జయరాజ్ రాజు లక్ష్మన్న డ్రైవర్ వీరేష్ కిరణ్ అల బకాష్ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్, అక్టోబరులలో బ్రహ్మోత్సవాలు



తిరుమల, ఆగస్టు 22, పురాణాల ప్రకారం శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలిసిన తొలినాళ్లలోనే బ్రహ్మదేవుడిని పిలిచి లోకకల్యాణం కోసం తనకు ఉత్సవాలు నిర్వహించాలని ఆజ్ఞాపించారట. స్వామివారి ఆజ్ఞ ప్రకారమే శ్రీవేంకటేశ్వరుడు ఆనంద నిలయం మధ్యలో ఆవిర్భవించిన కన్యామాసం(ఆశ్వయుజం)లోని శ్రవణా నక్షత్రం నాటికి పూర్తయ్యేలా బ్రహ్మదేవుడు తొమ్మిదిరోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించారట. అందువల్లే ఇవి 'బ్రహ్మోత్సవాలు'గా ప్రసిద్ధిచెంది అప్పటినుండి నిరాటంకంగా కొనసాగుతున్నాయి..చాంద్రమానం ప్రకారం ప్రతి మూడో ఏటా అధికమాసం వస్తూ ఉంటుంది. ఇలా వచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ రెండు బ్రహ్మోత్సవాలకు పెద్ద తేడా లేదుగానీ, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. ఈ ఏడాది అధికమాసం ఉన్న కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్స వాలు జరుగనున్నాయి.సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా సెప్టెంబరు 18న ధ్వజారోహణం, సెప్టెంబరు 22న గరుడ వాహనం, సెప్టెంబరు 23న స్వర్ణరథం, సెప్టెంబరు 25న రథోత్సవం(మహారథం), సెప్టెంబరు 26న చక్రస్నానం, ధ్వజావరోహణం జరుగనున్నాయి.నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా అక్టోబరు 19న గరుడవాహనం, అక్టోబరు 22న స్వర్ణరథం, అక్టోబరు 23న చక్రస్నానం జరుగనున్నాయి.. బ్రహ్మోత్సవాల కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను నిర్దేశిత వాహనసేవకు మాత్రమే అనుమతిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల అంకురార్పణ కారణంగా అక్టోబరు 14న సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది.

# టీటీడీ, అటవీ శాఖలకు పెద్ద టాస్క్

తిరుపతి, ఆగస్టు 22, శేషాచలం అభయారణ్యంలోని క్రూరమృగాల బెడద ఇప్పుడు టిటిడికి పెద్ద టాస్క్ లా మారింది. నడక మార్గంలో చిన్నారులపై చిరుతల దాడితో కలవరపడుతున్న టిటిడికి ఇప్పుడు ఎలుగు బంటి వ్యవహారం మరో చాలెంజ్‌గా మారింది. మూడు చిరుతలను బంధించిన టిటిడి, అటవీ శాఖ లకు చిరుతల సమస్యే కాదు, ఎలుగు బంటి సంచారం కూడా చిరాకు పుట్టిస్తోంది. శ్రీవారి మెట్టు మార్గంలో ఎలుగుబంటి బందించేందుకు ఎక్స్‌పర్ట్స్ టీమ్‌ను టిటిడి రంగంలోకి దింపింది.శ్రీవారి దర్శనానికి నడక మార్గంలో కొండకు చేరే భక్తులకు భద్రతపై భరోసా ఇచ్చేందుకు టీటీడీ ఎన్నో అవస్థలు పడుతోంది. అలిపిరి నడక మార్గంలో ఇటీవల చిన్నారులపై జరిగిన చిరుత దాడులు తీవ్ర కలకలం సృష్టించగా.. టిటిడి శేషాచలం అభయారణ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఏడుకొండలతో కూడిన శేషాచలం అడవులను ఎస్వీ అభయారణ్యంగా ప్రభుత్వం పాతికేళ్ళ క్రితమే ప్రకటించింది. 1998లో ఉమ్మడి చిత్తూరు కడప జిల్లాల పరిధిలోని శేషాచలం అడవులను ఎస్‌వి అభయారణ్యంగా ప్రకటించగా ఎన్నో వృక్ష జంతు జాతులకు నిలయంగా ఈ అటవీ ప్రాంతం ఉండి పోయింది. 67,541.31 హెక్టార్ల విస్తీర్ణంలోని శేషాచలం అడవుల్లో 52,597 హెక్టార్లు నోటిఫికేషన్ ప్రకారం శ్రీ వెంకటేశ్వర అభయారణ్యం పరిధిలో ఉంది. అభయారణ్యం పరిధిలోనే చిరుతలతో పాటు ఎలుగు బంట్లు, ఏనుగులు, అడవి కుక్కలు, అడవి పందులు, ముళ్ళ పందులు, నక్కలు, అడవి పిల్లులు, జింకలు, దుప్పిలు, కణతులతోపాటు ఎన్నో జీవరాసులు ఉన్నాయి.బయోస్పియర్ రిజర్వ్ ఫారెస్ట్ గా కూడా ప్రకటించిన శేషాచలం అటవీ ప్రాంతం నుంచి తరచూ బయటికి వస్తున్న క్రూర మృగాలు ఇప్పుడు నడక మార్గంలో శ్రీవారి భక్తులను హడలెత్తిస్తుండగా మ్యాన్ ఈటర్ గా మారిపోతున్నాయి. దీంతో క్రూర మృగాల నుంచి భక్తులను కాపాడేందుకు టీటీడీ, అటవీ శాఖలు ఆపరేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా 50 రోజుల్లోనే మూడు చిరుతలను బంధించి రెండు ఎస్వీ జూ కు, మరొక చిరుతను అటవీ ప్రాంతంలో వదిలిపెట్టిన అటవీ శాఖ ఇప్పుడు మరిన్ని చిరుతల వేటను కొనసాగిస్తోంది.చిరుతల సమస్య ఒక్కటే కాకుండా శ్రీవారి మెట్టు మార్గంలో భక్తుల కంటపడిన ఎలుగుబంటి ఇప్పుడు అంతటా సంచరిస్తోంది. అలిపిరి నడకమార్గం వరకు అలజడి చేస్తుంది. దీంతో ఎలుగుబంటిని బంధించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేపట్టింది. కెమెరా ట్రాప్ లను ఏర్పాటు చేసి ఎలుగుబంటిని గుర్తించే పనిలో పడింది. ఎలుగుబంటిని బోన్లో బంధించేందుకు అవకాశం లేకపోవడంతో వల పన్ని పట్టుకునే పనిలో టీటీడీ 100 మందిని సిబ్బంది అహర్నిశలు పనిచేసేలా చర్యలు చేపట్టింది. ఎక్స్‌పర్ట్ టీమ్‌ను రంగంలోకి దింపింది. మరోవైపు డ్రోన్ టెక్నాలజీని ఉపయోగిస్తోంది.ఇక శేషాచలం అడవుల్లో చిరుతలను, ఎలుగు బంట్లను గుర్తించి బంధించేందుకు ఏకంగా 500 కెమెరా ట్రాప్ లు ఏర్పాటు చేసింది. అయితే ఎలుగు బంటి జాడ తెలిసినా బంధించడంలో సక్సెస్ కాలేకపోయిన టీటీడీ, ఫారెస్ట్ సిబ్బందికి ఎలుగుబంటి ఆపరేషన్ టాస్క్ లా మారిపోయింది.కర్నూలు జిల్లాల్లోనూ ఆనవాళ్లు రాష్ట్రానికి చెందిన నంద్యాల జిల్లా రుద్రవరం మండలం పెద్ద కంబలూరు సమీపంలో రెండు చిరుతపులుల సంచారం చేస్తున్నాయి. దీంతో భయాందోళనలకు గురైన రైతులు, ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. సమాచారం అందించినా పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు. పైగా అటవీ ప్రాంతంలో చిరుతపులలో వస్తూపోతూ ఉంటాయని అడవి శాఖ అధికారులు నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు గ్రామ సమీపంలో రెండు చిరుత పులులు సంచరిస్తున్న నేపథ్యంలో రైతులు ఆవేదన ఇదీ..నంద్యాల జిల్లా, రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు గ్రామ సమీపంలో రెండు చిరుత పులులు సంచరిస్తూ ఉండడంతో రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత మూడు రోజుల క్రితం శ్రీరంగాపురం గ్రామ సమీపంలో చిరుత పులి సంచరించినప్పటికీ ఫారెస్ట్ అధికారులు చిరుత పులిని అడవిలోకి తిరిగి పంపించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మరికొన్ని చిరుతపులులు అటవీ సమీప గ్రామాలైన పెద్ద కంబలూరు సమీపంలోని పంట పొలాల్లో సంచరిస్తూ రైతులను గడగడలాడిస్తున్నాయి. చిరుత పులుల సంచారం గురించి రైతులు ఫారెస్ట్ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు అటవీ సమీపంలో చిరుత పులులు

వస్తూపోతూ ఉంటాయని అంతమాత్రాన భయపడాల్సిన అవసరం లేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం తిరుమల అడవుల్లో ఓ బాలికపై చిరుత దాడి చేసి చంపడంతో అటవీ సమీప గ్రామాల ప్రజలు చిరుతల సంచారం అంటేనే భయాందోళన చెందుతున్నారు. అటవీ సమీపాన వందల ఎకరాల్లో మినుము, మొక్కజొన్న ,వరి తదితర పంటలు రైతులు సాగు చేశారు. ప్రస్తుతము తెలుగు గంగ కాలువ ద్వారా నీరు ప్రవహిస్తూ ఉండడంతో రైతులు పంటలకు నీరు పెట్టుకునేందుకు వెళ్ళటానికి భయాందోళన చెందుతున్నారు. పంట పొలాల్లో సంచరిస్తున్న చిరుత పులులను అడవుల్లోకి వెళ్లేలా ఫారెస్ట్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. చిరుత పులులు సంచరిస్తున్నాయని సమాచారం అందించినప్పటికీ స్పందించని ఫారెస్ట్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

# మార్కెట్లో రాక్షస పుట్టగొడుగు...



ఏలూరు, ఆగస్టు 22, వర్షాకాలం రాగానే అక్కడక్కడ మనకు పుట్టగొడుగులు దర్శనమిస్తాయి. చూడడానికి తెల్లగా, మెరుస్తూ అందంగా ఉంటాయి. పుట్టగొడుగులు తినడం ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇలాంటి పుట్టగొడుగుల్లో కొన్ని విషపూరతమైనవి కూడా ఉంటాయట. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఒక భారీ పుట్టగొడుగు అందరిని ఆకర్షిస్తుంది. మెంటేవారి తోటలో నివాసముంటున్న మహమ్మద్ సరోజినీ తమ కుటుంబంతో కలిసి వారి స్థలంలోనికి నడుచుకుంటూ వెళ్తున్నారు. వారి స్థలంలో రోడ్డు పక్కన మెరుస్తూ తెల్లగా కనిపిస్తుండడంతో అక్కడికి వెళ్లి చూశారు.అది ఒక పెద్ద పుట్టగొడుగు. సుమారు రెండు కేజీలు ఉన్న పుట్టగొడుగులు చూసి వారంతా ఆశ్చర్యపోయారు. ఆ పుట్టగొడుగును తీసుకుని రైతు బజార్ లోనికి వెళ్లారు. అక్కడి వ్యాపారస్తులు ఆ పుట్టగొడుగులు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద పుట్టగొడుగు ఎప్పుడు మార్కెట్ కి రాలేదని దీని విలువ 700 నుండి 900 రూపాయలు వరకు ఉంటుందని వ్యాపారస్తులు వారితో చెప్పారు.ఆ పుట్టగొడుగును అక్కడనుండి ఇంటికి తీసుకు వచ్చేసారు మహమ్మద్ సరోజిని. ఇంత భారీ సైజులో ఏర్పడిన పుట్టగొడుగును ఎప్పుడూ చూడలేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. పుట్టగొడుగులు సాధారణంగా 100 గ్రాములు వరకు ఉంటాయని, భారీగా పెరిగిన వాటిలో విష పదార్థాలు ఉంటాయని అంటున్నారు పశ్చిమగోదావరి జిల్లా ఉండి లోని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మల్లికార్జునరావు.భారీ సైజులో ఉన్న పుట్టగొడుగులను తినకూడదని సూచిస్తున్నారు. పుట్టగొడుగులు ఆరోగ్యానికి మంచిదని ప్రోటీన్స్ ఎక్కువగా ఉండి, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉంటాయని అంటున్నారు. పుట్టగొడుగుల మీద అవగాహన లేకుండా తినడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని ఆయన చెప్పారుమనకు కనిపించే పుట్టగొడుగులు అన్నీ మంచివి కావు. ఇందులో 70 నుంచి 80 రకాల పుట్టగొడుగులు చాలా విషపూరితమైనవి. ఈ ప్రాణాంతకమైన శిలీంద్రాలు ఉన్నాయి. చూడటానికి ఒకేలా ఉన్నా.. ఇందులో కొన్ని ప్రాణాలను తీసేవి కూడా ఉన్నాయి. బహుశా అన్ని పుట్టగొడుగులలో ప్రాణాంతకమైనవి అని చెప్పలేము. ఇలాంటి విషపూరితమైనవి ఐరోపా అంతటా కనిపిస్తాయి. తినదగిన గడ్డి పుట్టగొడుగులు, సీజర్ పుట్టగొడుగులను దగ్గరగా పోలి ఉంటాయి. వీటిని తింటే శరీరమంతా కణాలను త్వరగా దెబ్బతీస్తాయి. తిన్న తర్వాత 6 నుంచి 12 గంటలలోపు కడుపు నొప్పి, వాంతులు, రక్తపు విరేచనాలు అవుతాయి. దీని వలన కణజాలం నుంచి ద్రవం వేగంగా వ్యాప్తి చెందుతుంది. మష్రూమ్ టాక్సిన్స్ అనేది ఫంగస్ ద్వారా ఉత్పత్తి చేయబడిన ద్వితీయ జీవక్రియలు .చాలా మందికి మార్కెట్లో కనిపించే ప్రసిద్ధ బటన్ లేదా పోర్టోబెల్లో పుట్టగొడుగుల గురించి మాత్రమే తెలుసు. కానీ తినడానికి పనికొచ్చేవి అనేక రకాల పుట్టగొడుగులు ఉన్నాయి. వీటిలో మనం ముఖ్యంగా 20 రకాల పుట్టగొడుగుల తినేటివి ఉన్నాయి. ఇతర రకాలు మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి, తక్కువ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను పెంచడానికి వాటి ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. క్యాన్సర్, ఇతర తీవ్రమైన వ్యాధుల చికిత్సకు కూడా ఉపయోగపడతాయి.పుట్టగొడుగులు 90 శాతం నీటితో తయారవుతాయి. పుట్టగొడుగు అనేది ఒక శిలీంధ్రం.. కండగల, బీజాంశం-బేరింగ్ ఫలాలు కాస్తాయి. ఇది నేలపై లేదా దాని ఆహార వనరుపై పెరుగుతుంది. పుట్టగొడుగులను ఇప్పుడు అనేక వంటకాల్లో.. ముఖ్యంగా చైనీస్, కొరియన్, యూరోపియన్, జపనీస్ వంటలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అనేక రకాల పుట్టగొడుగులతో రుచికరమైన వంటకాలు చేయవచ్చు. మార్కెట్లో అందుబాటులో ఉన్న విభిన్న రకాలతో చాలా రకాల వంటలను సిద్ధం చేస్తారు. పుట్టగొడుగులు వాటి జనాదరణకు కేవలం వాటి ఆహ్లాదకరమైన రుచి మాత్రమే కాకుండా వాటిలో లభించే పోషకాహార ప్రొఫైల్‌పై ఆధారపడి ఉంటాయి. అన్ని తినదగిన పుట్టగొడుగులు మీకు అవసరమైన పోషకాలను అందిస్తాయి.

# రాజస్థాన్‌లో సవాల్ విసురుతున్న ఆప్

## రానున్న ఎన్నికల్లోనూ ఆప్ కీలకం

## బిజెపికి ప్రతిష్ట కానున్న రాష్ట్రాల ఎన్నికలు

న్యూఢిల్లీ,ఆగస్ట్22( ఢిల్లీ, పంజాబ్‌లో తిరుగలేని విజయాలను సొంత చేసుకున్న ఆప్ గుజరాత్‌ను కూడా కొంత ప్రభావితం చేసింది. ఇప్పుడు ఎన్ని ఆటోపోట్లు ఎదురయినా జాతీయ పార్టీగా దూసుకుని పోతోంది. అరవింద్ కేజ్రీవాల్ పాలనాతీరు శైలిపై ప్రజల్లో నమ్మకాలు పెరుగుతున్నాయి. మోడీ వ్యవహార శైలితో పోలిస్తే ఆప్ ప్రజలకు దగ్గరవుతోంది. వరుస కేసులు, వేధింపులు, ఢిల్లీ ఆర్డినెన్స్ చట్టం వంటి వాటివల్ల ఆప్ కూడా ఇక బిజెపితో అమీతుమీకి సిద్ధం అవుతోంది. బిజెపిని దెబ్బకొట్టగలిగే సత్తా ఆప్‌కు మాత్రమే ఉందన్న భావనను ప్రజల్లో కలిగిస్తోంది. ఇకపోతే త్వరలో ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావించాలి. ఈ ఎన్నికల్లో విజయం కీలకం కానుండటంతో అవి బీజేపీకి పరీక్ష కానున్నాయి. ఈ ఏడాది చివరలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు బీజేపీకి అగ్నిపరీక్షేనని చెప్పవచ్చు. ఈ రాష్ట్రాల్లో ఫలితాలు బీజేపీకి ఏ మాత్రం అనుకూలంగా లేకున్నా 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుందని పరిశీలకుల అంచనా. రాజస్థాన్‌లో కాంగ్రెస్ పాలనపట్ల వ్యతిరేకత వస్తోంది. అక్కడ పోటీ చేయాలన్న ఆలోచనలో ఆప్ ఉంది. అయితే ఇండియాకూటమిలో చేరితో ఆప్ పరిస్థితి ఎలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు మద్దతుగా ఆప్ పోటీపడుతుందా లేదా అన్నది చూడాలి. పైగా ఆప్ ఇక్కడ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. పట్టును పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఈ రాష్ట్రం పార్టీ అగ్రనేతలు, కేంద్ర ప్రభుత్వ అధినేతల సొంత రాష్ట్రం కావడంతో బీజేపీకి మరింత ప్రతిష్ఠాత్మకంగా మారింది.

# జర్నలిస్టులపై దాడులు సిగ్గు సిగ్గు

## వంకిరి రామ చంద్రుడు . విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ :-జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ మంగళవారం నాడు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టుల కు మద్దతు తెలిపిన బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ ,విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు మరియు న్యాయవాది ఈ సందర్భంగా వంకిరి.రామచంద్రుడు మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తు అవినీతి అక్రమాలు వెలికి తీసి సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని .అక్రమ కేసులు బనాయించిన జర్నలిస్టులపై కేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడ కూడా పునరావతం కాకుండా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# భవన నిర్మాణ కార్మికులలకు ఇళ్ల పట్టాలు : ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి.



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ :-భవన నిర్మాణ కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడం ఎంతో సంతృప్తినిచ్చిందని, పేదలకల సాకారమైందని ఎమ్మెల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే వైయస్సార్ నగర్ లో కేటాయించిన స్థలాల్లో భవన నిర్మాణ కార్మికులకు 13 మంది కి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో సమస్యలను పరిష్కరించి ఇటీవలే 15 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఈ రోజు 13 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు . త్వరలో మరో 12 మందికి ఇళ్ల పట్టాలను అందజేస్తామని తెలిపారు . ఇళ్ల పట్టాలను తీసుకున్న భవన నిర్మాణ కార్మికులకు హౌసింగ్ ద్వారా లోన్లను మంజూరు చేసి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావళి, మాజీ కౌన్సిలర్లు అనీల్ అమృత రాజ్, జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు దేవ నగర్ భాష ,సాయిరాం రెడ్డి, కారు రవికుమార్ మరియు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# మహానంది పాత్రికేయులపై పెట్టిన అక్రమకేసులకు నిరసన

## ఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ :-మహానంది పాత్రికేయులపై పెట్టిన అక్రమకేసులకు నిరసనగా ఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలను నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ లు ప్రారంభించారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టు సోదరులకు టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, ఎస్డిపిఐ నాయకులు కరీముల్లా, కార్యవర్గ సభ్యులు మాజీద్ ఖాన్, అబ్దుల్ రజాక్ తదితరులు మద్దతు పలికారు. నిరాహార దీక్షలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, మహానంది వార్త మధు, రాజ్ న్యూస్ జిల్లా స్టాఫర్ మధు, కమిటీ నాయకులు ప్రదీప్, సాయివర్మ, నాగమణి, ఎలిజబెత్ రాణి, రాజశేఖర్, అర్షద్, వైఫై భాష, శివకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. వీరికి స్థానిక జర్నలిస్టులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్న పాత్రికేయులపై దాడి అమానుషమన్నారు. అక్రమ కేసులను ఎత్తి వేయాలని కోరారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఏపీయూడబ్ల్యూజే నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, సభ్యులు రాజ్ కుమార్ రెడ్డి, చల్లా మధు. అనుముల శ్రీనివాసులు. తదితరులు మద్దతు పలికారు.

# సామాజిక అంతరాలపై ద్రుష్టి పెడతారా - లేదా ప్రజాతంత్ర శక్తులంతా ఐక్యమై ప్రతిఘటించమంటారా యం డి ఆనంద్ బాబు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి





కర్నూలు , ఆగష్టు 22 విభారె న్యూస్ : జిల్లాలో దళితుల పట్ల కొనసాగుతున్న అంటరానితనం, సామాజిక అసమానతలపై పాలకవర్గాలు, అధికారులు ఇప్పటికైనా దృష్టి పెట్టి పరిష్కరిస్తారా, లేదా దళిత, గిరిజన, ప్రజాతంత్ర శక్తులందరిని కూడగట్టి ప్రతిఘటించమంటారా అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు హెచ్చరించారు. మంగళవారం కెవిపియస్ మండల జనరల్ బాడీ సమావేశం కౌతాళం మండల కేంద్రం లోని రైతు సంఘం కార్యాలయం లో మండల అధ్యక్షులు హెచ్ చిన్న మారయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతితులుగా హాజరైన కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు, జిల్లా నాయకులు రాజా రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అంటరానితనం ఝటిలంగా ఉన్న రెండవ జిల్లాగా కర్నూలు ఉండగా, కర్నూలు జిల్లాలో కౌతాళం కోసిగి మండలాలు మొదటి, రెండు స్థానాలను ఆక్రమిస్తున్నాయన్నారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో దళితులను రచ్చబండల పైన కూర్చోనివ్వరని, క్షవరం చేయకుండా, హోటల్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగిస్తున్న గ్రామాలు చాలా ఉన్నాయన్నారు. దళిత వాడలు వెలివాడలుగా సమస్యలకు నిలయాలుగా ఉంటున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి అంటరానితనాన్ని నిర్మూలించకపోతే, కలిసి వచ్చే ప్రజాతంత్ర శక్తులందరినీ కూడగట్టి ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. జనరల్ బాడీ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బంటకుంట తాయప్ప, మండల కార్యదర్శి మల్లనహట్టి తాయప్ప, మండల నాయకులు వీరేష్, భాస్కర్, చంద్రప్ప, రాగప్ప, కృష్ణ, హనుమేష్, పంపన్న, ఈరన్న, హనుమంతు, చిన్న ఈరన్న, ఆదాము తో పాటు మరో 40 మంది పాల్గొన్నారు.

# శ్రావణమాసం 2వ శుక్రవారం సూర్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహణ.



కర్నూలు ఆగష్టు 22 విభారె న్యూస్.శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 10 గంలకు సామూహిక వరలక్ష్మీ వ్రతము జరుపబడును.(వ్రతము చేసుకొనదలచిన భక్తులు పంచామృతాలు,పండ్లు, పూలు, టెంకాయలు, తెచ్చుకొనగలరు)వ్రతమునకు:- 250/-సంప్రదించవలసిననెం:-డి.లక్ష్మీనరసింహాశర్మ:8008774086. దేవాలయంఫోన్‌పే గూగుల్ పే నెంబరు: 8896123777.

# మెగాఫ్యాన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 22 విభారె న్యూస్:-మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదినం పురస్కరించుకొని ఆయన అభిమాన సంఘం సేవా కార్యక్రమాలు చేశాయి. మెగాస్టార్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్, కార్యదర్శి భరత్ సాగర్లఆధ్వర్యంలో ఫ్యాన్సీ సభ్యులు మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు పాలు , బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి యువతను సేవా రంగం వైపు నడిపించారని, రక్తదానం, నేత్రదానం లాంటి సేవలు ఆయన అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నారని ప్రశంసించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులుశివ,చైతన్య, వీరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం తొలి మంగళవారం శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు ఆగష్టు 22 విభారె న్యూస్.పట్టణంలో ని మెయిన్ బజార్ లో వెలసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో శ్రావణ మాసం తొలి మంగళవారం ను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రాతః కాలంలోనే అమ్మవారికి అభిషేకం అర్చన అలంకరణ చేసి నిమ్మకాయల మాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి మహా మంగళహారతి నిర్వహించారు.శ్రావణ మాసం ను పురస్కరించుకొని భక్తులు అమ్మవారి దర్శనార్థం విరివిగా పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.తమ తమ మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారి కృపకు పాత్రులైనారు. పై పూజా కార్యక్రమాలు అన్నియు ఆలయ పూజారులు నాగరాజు దంపతులు నిర్వహించారు.

# ఫిర్యాదు కు,మాట్లాడాలి అనుకున్న 9154987020 నెంబర్ కు కాల్ చెయ్యండి-- జిల్లా ఎస్పీ




నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా ప్రజలకు పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి ,మరియు సెంట్రల్ కంప్లైంట్ సెల్ గురించి సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ గారిని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నంబర్ కు ఫోన్ చేసి గాని లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయ వచ్చును అని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు .ఆన్లైన్ మోసాలకు సంబంధించి,జాబ్ ఇప్పిస్తామని మోసం చేసిన, బిట్ కాయిన్స్ సంబంధించి గాని, లోన్ యాప్ లలో మోసపోయిన గాని, మరి ఏ ఇతర సైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930 నంబర్ కి గాని, నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ విభాగానికి సంబంధించి 9194987034 నంబర్ కు గాని కాల్ చేసి సంప్రదించవచ్చునని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేశారు.

# అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి---ఇసాక్ బాష ఎమ్మెల్సీ



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ . వక్ఫ్ బోర్డు ఆస్తులను భూ కబ్జాదారుల నుండి విముక్తి చేసి మైనారిటీ సంక్షేమానికి ఉపయోగించాలని మంగళవారం కర్నూలు కలెక్టరేట్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన మైనారిటీ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు . ముఖ్య అతిథిగా ఇసాక్ బాషా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మైనారిటీల సమస్యలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా చాలా ఉన్నాయని మరియు వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన అంశాలను ఉద్దేశించి మాట్లాడారు. నంద్యాలకు ఒకరోజు తప్పకుండా రావాలని ఆ సమస్యలను పూర్తిస్థాయిలో విచారణ జరపాలని వక్ఫ్ బోర్డు అధికారులను కోరారు.

# శ్రీ నృసింహా స్వామి జన్మ , స్వాతి నక్షత్రం వేడుకలు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 విభారె న్యూస్ :- నంద్యాల తెలుగు పేటలో శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం మంగళవారం శ్రీ నృసింహా స్వామి జన్మ నక్షత్రం. స్వాతి నక్షత్రం. పురస్కరించుకుని ఆలయం లో ఉదయం అర్చకులు స్వామి వారికి పంచామృత అభిషేకం మరియు స్నపన తిరుమంజన కార్యక్రమం నిర్వహించి తదుపరి స్వామి వారి కి వస్త్రాలు, పూలమాలలు తో అలంకరించి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు స్వామి వారి అభిషేకం తిలకించి, మహా మంగళహారతి మరియు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు .

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**